ఈ వారం 'సరసం'

# అంతరంగ చిత్రం

—— ఎం.ఉదయభాను

కిటికీ రెక్కలు గాలికి టపటపా కొట్టుకోవడంతో లేచివెళ్ళి కిటికీ తలుపులు మూసి వచ్చి సోఫాలో కూర్చున్నాను. బయట చల్లగాలి వీస్తోంది. గుండెలనిండా గాలిపీల్చుకున్నాను. మట్టివాసన నా నాసిక తాకింది. దూరంగా ఎక్కడో వర్షం పడుతున్నట్టుంది. పక్కనేవున్న టీపాయ్ మీద వున్న ఫ్లాస్క్ చేతిలో తీసుకుని వేడి వేడి కాఫీ తాగుదామనుకొన్నాను. ఇంకో అరగంటలో ఎలాగూ మేఘన వచ్చేస్తుంది. కలిసి కాఫీ తాగొచ్చని దాన్ని తిరిగి యథాస్థానంలో పెట్టేసా.

ఆ పక్కనే టేప్ ఆన్ చేసా! హరిప్రసాద్ చౌరాసియా ఫ్లూట్ భూపాలరాగం వీనుల విందు గావినిపించసాగింది. ఈ వారం రోజుల్లో జరిగిన సంఘటనలు ఒక్కసారి మదిలో మెదిలాయి. రీసెర్చిస్కాలర్ అయిన మేఘనలాంటి కలవారి పిల్ల తనలాంటి సామాన్యుణ్ణి పెళ్ళి చేసుకోవడం నిజంగా ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను. నేనేం డబ్బున్న వాణ్ణి కాను, పెద్ద చదువులు చదువుకోలేదు. అందగాణ్ణి కాను. పైగా నేను .... ఆ విషయం తలచుకొంటే గుండె ఆగినంత పనౌతుంది నాకు.

మేఘన చేయి అందుకునే వరకూ నేనెంత ఒంటరివాణ్ణో నాకు తెలియలేదు. అందరూ ఆదర్శాలు వల్లిస్తారు కాని ఆచరణలో పెట్టేవారు కొందరే. అలాంటి వారిలో మేఘన ముందు వరసలో ఉంది. ఎందరినో ఎన్నో విధాల ఎదిరించి నన్ను పెళ్ళి చేసుకుంది.

ఆమెకు ఏ విధంగా కృతజ్ఞతలు చెప్పాలో అర్థం కాలేదు.అదేమాట మా తొలిరేయినాడు అంటే మృదువుగా వారించింది మేఘన.

"మన ఇద్దరి మధ్య ఉండాల్సింది కృతజ్ఞతలు, క్షమాపణలు కాదు. ప్రేమ... అనురాగం."

"ప్రేమా? ప్రేమంటే...?" అడుగుతున్న నా చేతులను తన చెంపల కానించుకుంది. చేతులకు తడిగా తగిలింది.

"ఏడుస్తున్నావా మేఘనా? ప్రేమంటే తెలియని ఈ మూర్ఖుణ్ణి కట్టుకున్నందుకు."

"ఊహూ.... ప్రేమను కళ్ళతో కాకుండా మనసుతో చూడగలిగిన నీలాంటి వాణ్ణి చేసుకున్నందుకు నా అదృష్టానికి పొంగిపోతున్నాను" అంటూ నాకు మరోమాట మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వకుండా తన పెదవులతో నా పెదవులు మూసింది. ఎక్కడో దూరంగా పైరిల్లిన /ఆకాశంలో ఉరుము ఉరిమింది.

నా జీవితంలో తొలి స్త్రీ స్పర్శ అది. నన్ను గాఢంగా అల్లుకుంది మేఘన. మేఘాల్లో విహరిస్తున్నట్టుగా ఉంది నాకు.

నా చేతుల్లో మేఘన ముఖాన్ని తడిమాను. విరిసిన కమలం స్ఫురించింది. పాల భాగం మీటాను. వీణమీటినట్టయింది. ఆమె మెడ నిమిరాను. శంఖాన్ని స్పృశించినట్టుంది.

హిమగిరులు గిరిశిఖరాలు, నదీనదాలు, ఇసుక తిన్నెలు, అంభోధి తరంగాలు మొత్తం ప్రకృతిని వీక్షింప జేసింది, మేఘన.

ఇంద్ర ధనస్సుతో ఆడుకొని అలసిపోయిన పసివాడిలా ఆమె ఒడి చేరిన నాకు తన కనురెప్పల దుప్పటి కప్పింది.

"ప్రేమంటే తెలిసిందా?" ఆర్తిగా అడిగింది.

"ప్రేమంటే నువ్వే...." అంటూ ఆమె గుండెలో ఒదిగిపోయాను.

* * * * *

టక్...టక్... తలుపు చప్పడవడంతో ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పెట్టి గబగబావెళ్ళి తలుపు తీసా. కరెంటు పోయినట్టుంది. కాలింగ్ బెల్ మ్రోగలేదు.

"చీకట్లో కూర్చున్నారేమిటండీ...? దీపం వెలిగించలేకపోయారా?" అంటూ మేఘన లోపలికి వచ్చింది.

నా పరధ్యానానికి నన్ను నేనే తిట్టుకున్నాను.

"సారీ డార్లింగ్. థీసిస్-కోసం ఓ ఫ్రెండ్ దగ్గర లేటైంది."

"నీ రీసెర్చ్ ఇంకా పూర్తికావడానికి ఎన్నాళ్ళు పడుతుంది."

"వెరీ సూన్. మీలాంటి మంచి మొగుడుంటే అదెంతసేపు" అంటూ హఠాత్తుగా నన్ను హత్తుకుంది.

"సారీ మేఘనా. నువ్వెంత అలసిపోయావో నాకు తెలుసు. నీకోసం నేనుకూడా కాఫీ తాగకుండా కూర్చున్నాను తెలుసా."

"ఓహో అబ్బాయిగారు అలిగారే" అంటూ చిలిపిగా నా చెవి కొరికి, నాతలను తన గుండెలకేసి అదుముకుంది. ఒక్కసారి ఉక్కిరి బిక్కిరి అయినట్టయింది నాకు. నాకు తెలియకుండానే నా చేతులు రెండు మేఘన చుట్టూ బిగుసుకున్నాయి.

మా ఇద్దరి ఉచ్ఛ్వాసనిశ్వాసాలతో గదిలో గాలి వేడెక్కింది.

వనిత తనంత తాను వలచి వచ్చిన చలించని మగాడు ఉంటాడా? సరిగ్గా నాపరిస్థితి అలాగే ఉంది.

నా పెదాలతో మేఘన కన్నులు స్పృశించాను. ఎందుకో కమిలిన కలువల్లా అనిపించాయి.

మెడను తాకాను...ఊహూ.

మేఘన గుండెల దగ్గర చేరి గట్టిగా శ్వాసపీల్చాను. ఏదో తేడా. ఏదో తెలియని అసీజీనెస్ ఆవరించింది నన్ను.


స్మెల్ ఆఫ్ సెకన్స్... ఏదో తేడా...

"నో..." అంటూ అరిచాను.

"వ్వాట్ హ్యాపెన్డ్? వాట్ ఈజ్ ద రాంగ్..."

"యూ... ఛీట్... నన్ను మోసం చెయ్యలేవు. మేఘనలా గొంతు మార్చి మాట్లాడితే గుర్తించలేనంత మూర్ఖుణ్ణి కాను."

ఇంతలో కరెంట్ వచ్చింది. ఆగిపోయిన టేప్ తిరిగి సంగీతం వినిపించ సాగింది. టక్కున టేప్




పిచ్చాసుపత్రిలో పిచ్చివాళ్ల మధ్య చర్చ మొదలయింది.


"ఈ ఆస్పత్రిలో అందరి కంటే పిచ్చివాడు ఎవరు?" అని చాలా సేపు చర్చించారు.

"డాక్టర్ అందరి కంటే పిచ్చివాడు" అన్నాడొక పిచ్చివాడు.

"ఎలా?" అడిగాడు మరొకడు.

"ఎటువంటి పిచ్చి లేకపోయినా జీవితాంతం ఇక్కడే వుంటాడు గనక....."చెప్పాడు మొదటి పిచ్చివాడు.





ఆఫ్ చేసాను.

"ఇటురా..." అంటూ మేఘనను దగ్గరగా తీసుకొని మెడచుట్టూ చేతులు బిగించాను. నా చేతివేళ్ళు ఆ కంఠం చుట్టూ బలంగా బిగుసుకు పోతుండడంతో

"ప్లీజ్... లీవ్...మీ..." కీచుగా వినిపించిందా కంఠం.

"నేనే మేఘన అంటే కాదంటావేమిటి...? నీగ్గానీ పిచ్చెక్కిందా" గట్టిగా కేకలు వినిపించాయి.

ఈ సారి శబ్దం వినిపిస్తున్నవైపు తిరిగాను.ఎంత స్పీడుగా తిరిగానో అంతే స్పీడ్‌గా మేఘన చేతులు పట్టుకున్నాను. ఆమె చేతులను ముఖానికి ఆనించుకున్నాను. వెన్నెల్లా చల్లగా ఉన్నాయి. సందేహం లేదు. నన్నాదుకున్న స్నేహ హస్తం ఇదే.

వెంటనే మోకాళ్ళపై వాలిపోయి పసిపిల్లాడిలా మేఘన నడుంచుట్టూ చెదులువేసి చీరకుచ్చిళ్ళలో మొహందాచుకున్నాను.

మా ఇద్దరి మధ్య నీడలా వున్న మూడోవ్యక్తి మౌనంగా వెళ్ళిపోయినట్టు నాకు స్పష్టంగా తెలుస్తోంది.

"మేఘనా నాకు కళ్ళు లేవు నిజమే. నేను చూడలేనన్న సంగతి అందరికీ తెలిసిందే. నాకు ఏది ఏ ఆకారమో తెలియక పోవచ్చు. కాని రెండు కళ్ళు ఇవ్వని దేవుడు మాకో వరమిచ్చాడు."

"ఏమిటది...?" ఆశ్చర్యంగా అడిగింది మేఘన.

"అదే స్పర్శ. మీరు రెండు కళ్ళతో తెలుసుకొనే విషయాలు మేం స్పర్శతో తెలుసుకుంటాం. మీకు కేవలం రెండే కళ్ళు. మాకు వళ్ళంతా కళ్ళే. వేయికళ్ళు. పరిసరాలు వాసనతో తెలుసుకొంటాం. శబ్దంతో ఎవరెక్కుడున్నారో ఎంత దూరంలో వున్నారో వెంటనే గ్రహించగలం. అసలు నాకీ పరీక్ష ఎందుకు మేఘనా?"

"సారీ మయూర్. ఐయామ్ రియల్లీ సారీ. నిన్ను పరీక్షించడంకాదు. ఇలాంటి మోసాలుకూడా జరుగుతాయని నీకు తెలియజెప్పడం కోసమే ఈ చిన్న నాటకం. నీ మనసు బాధిస్తే నన్ను క్షమించు. అయినా నన్నెలా పోల్చావు...?"

"నేను నిన్ను చూసేది కళ్ళతో కాదు. నా మనసుతో. కంటికి కనిపించే రూపాల్ని, రంగుల్ని గురించి మాటల్లో చెప్పటం సులభం కాదు. కాని నీ సాన్నిహిత్యంలో నీ రూపాన్ని నా అంతరంగంలో చెరగని చిత్రంగా నిలుపుకున్నాను. కోటిమందిలో కూడా నిన్ను గుర్తించగలను."

"థ్యాంక్యూ... మయూర్... నేను కోరుకుంది ఇలాంటి ప్రేమనే. మనోనేత్రం సబ్జెక్టుపై నా థీసిస్ ఈ రోజుతో పూర్తయింది." అంటూ ఆర్తిగా నన్ను హత్తుకుంది మేఘన! పురివిప్పిన మయూరంలా నాట్యమాడింది నామనసు.

"నవల చాలా అద్భుతంగా రాసా వోయ్! అందులో మంచి సంఘటలున్నాయి. కొత్తదనం వుంది. దేనికీ కాపీ కాదు. నిజ జీవితానికి దగ్గరగా ఉంది" అన్నాడు నిర్మాత. "అయితే ఈ కథని సినిమాకి తీసు కుంటారా సార్!" అడిగాడు రచయిత. "అబ్బే ఇలాంటి కథలు సినిమాకి పనికి రావు!" అన్నాడు నిర్మాత.




# ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Delhi- Badrinath-Kedarnath-Gangotri- Yamunotri- Delhi | Every Friday | 4,500/- |
| 2. | Delhi-Badrinath-Kedarnath Delhi | Every Mon/Fri (Non-Ac) | 2,700/- |
| | | (AC) | 2,800/- |
| 3. | Delhi-Allahabad- Varanasi-Gaya-Ayodhya-Delhi | Every Friday | 3,200/- |

Fare includes accommodation, Veg. food enroute, transport and guide services.We are running approved LTC tours in collaboration with Tourism Corporation of Gujarat Limited, a Government of Gujarat Undertaking/ITDC. All tours are by Super Deluxe buses, starting from our New Delhi Office. Contact our offices at Bangalore Ph: 2262633, Vijayawada Ph: 576624, Madras Ph: 585253, Hyderabad Ph: 3307933, Bombay Ph: 4326895 for advance reservations.

మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన గోంగూర, ఆవకాయ పచ్చళ్ళతో తెలుగు భోజనం మా హోటళ్ళలోని అమరావతి / సుప్రభాత్ రెస్టారెంట్లలో లభించును.

**HOTEL SOUTHERN/SOUTHERN TRAVELS (P) LTD.**

( Recognised by Department of Tourism, Govt. of India)

ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ

18/2 Arya Samaj Road,
Karol Bagh, New Delhi-5,
Phones: 5722210,5739508
Fax: 011-5751308

A5, Pavan Palace,Ground Floor,
Opp: T.S.R. Complex,
Dwaraka Nagar,
Visakhapatnam-530 016.
Phones: 545565 & 541099

SUVARNA